## జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా నిలవాలి

➤ వివరాలు 02లో..



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 13, ఆగస్టు 2025 పేజీలు: 04

# పాలకేంద్రం వద్ద రహదారి ధ్వంసం..

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణ స్పందన స్థలానికి చేరుకుని పరిస్థితి పరిశీలన అదే రోజు మరమ్మతులు పూర్తి

తొర్రూర్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 12:

తొర్రూర్ పట్టణంలోని పాలకేంద్రం సమీపంలో రహదారి పూర్తిగా ధ్వంసమై, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతం నుంచి మట్టి, రాళ్లు, చెత్త ప్రవహించి రహదారి మీద పేరుకుపోయాయి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రహదారి పై పొర ఊడిపడి, లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గమనించిన స్థానికులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి, మిగతా 2లో..





# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం..

### • భారీ వర్షాల నేపథ్యంలో తల్లడిల్లుతున్న ప్రజల కోసం 'నేనున్నాను'.. అంటూ లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కొండా మురళీధర్ రావు



వరంగల్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 12:

వరంగల్ పట్టణ ప్రజలు అధైర్య పడొద్దు అండగా నేను ఉన్న, భారీ వర్షాల నేపథ్యంలో తల్లడిల్లుతున్న ప్రజల కోసం నేనున్నాను అంటూ లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన వరదల వలన ముంపుకు గురైన బాధితులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించిన, కొండా మురళీధర్‌రావు. నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం నుంచి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్లోని బిఆర్ నగర్, నగర్, 40వ డివిజన్ డీకే నగర్, 35వ డివిజన్ మైసయ్య నగర్, 38వ డివిజన్‌లోని ఖిలా అగర్తలా చెరువు, 27వ డివిజన్ కొండా పటేల్ కాలనీ, 27వ డివిజన్ పెద్ద అండర్ బ్రిడ్జ్, 28వ డివిజన్ మిగతా 2లో..





## జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా నిలవాలి

- జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్ర ప్రసాద్

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 12:**

జర్నలిస్టులు సమాజంలోని సమస్యలకు దిక్సూచిలుగా, మార్గదర్శకులుగా వ్యవహరించాలని మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్ర ప్రసాద్ సూచించారు.

**దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ శుభారంభం..**

మంగళవారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో గల పౌర సంబంధాల శాఖ కార్యా లయంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, యూనియన్ ఏర్పాటు శుభపరిణామమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు సమాజంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారికి చేదోడువాదోడుగా ఉండి సహకారం అందించడంతో పాటు, మనోధైర్యం నింపడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే విధంగా పనిచేస్తారని, అందువల్ల వారి సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెల్తూరి పూర్ణ చందర్, గౌరవ సలహాదారుడు ధర్మారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, చింతకుంట్ల ఏకాంబరం, కోశాధికారి ఇరుకుల కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యుడు మిడతపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా ద తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 12:**

సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం నాడు ఆకస్మికంగా తనఖీ నిర్వహించారు. ముందుగా ఆస్పత్రిలో హాజరు రిజిస్టర్ను పరిశీలించారు అనంతరం ఆసుపత్రిలో జనరల్ వార్డులో తిరిగి వైద్య సేవల పట్ల రోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. అత్యవసర సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని.. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది డాక్టర్లు సమయపాలన పాటించి వైద్య సేవలు అందించాలని లేకుంటే చర్యలుతీసుకుంటామన్నారు. ఆస్పత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు. డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకేంద్రం వద్ద రహదారి ధ్వంసం







(మొదటిపేజీ తరువాయి..)

ప్రదేశానికి చేరుకుని రహదారి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులను, సిబ్బందిని పిలిపించి అత్యవసరంగా మరమ్మతు పనులు ప్రారంభించేలా ఆదేశించారు. సిబ్బంది మట్టిని, రాళ్లను తొలగించి, రహదారిని సరిచేసి, కొత్త పొర వేసే పనులను వేగవంతం చేశారు. సాయంత్రానికి రహదారి పునరుద్ధరణ పూర్తయింది. ఈ తక్షణ చర్య వల్ల స్థానిక ప్రజలు ఊరట పడ్డారు. "ప్రజల సమస్యలను చెప్పగానే పరిష్కరించడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత. వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు ఎక్కడ ఉన్నా వెంటనే మరమ్మతులు చేయిస్తాం. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చురుకైన స్పందనపై స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. "మా సమస్యను అంత తక్కువ సమయంలో పరిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే గారి తక్షణ చర్యకు ధన్యవాదాలు" అని వారు పేర్కొన్నారు.



# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ.. భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీటిని స్థానిక వరంగల్ మున్సిపల్ సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు.



## మాజీ ఎమ్మెల్యే జీవితం గంగలో కలిసినట్టే

- బీఆర్ఎస్ మండల పార్టీ యువ నాయకుడు ఎనుతుల గణేష్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 12:**

రెండు పర్యాయలుగా బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి అండదండలతో అచ్చంపేట నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా గెలుపొంది నేడు మీకు దిక్సూచి మార్గాన్ని అందించిన బీఆర్ఎస్ పార్టీ పెద్దలను తమ ఇష్టం వచ్చినట్లు నోరు జారుతూ మాట్లాడడం ఇది మీకు సబబు కాదని బీఆర్ఎస్ పార్టీ అమ్రాబాద్ మండల యువ నాయకుడు వెనుపోతుల గణేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గణేష్ మాట్లాడుతూ.. గువ్వల బాలరాజు నీవు కాషాయం పార్టీలో చేరినావు మేము కాదనము కానీ పొయ్యేటోనివి మౌనంగా పోకుండా మా టిఆర్ఎస్ అధినేతలు కెసిఆర్, కేటీఆర్ లను ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావు ఖబర్దార్ అంటూ ఈ సందర్భంగా హెచ్చరించారు. నేను మిమ్మల్ని ఒకటే ప్రశ్నిస్తున్న 2021 లో నీవెవరో మా అచ్చంపేట ప్రజానీకానికి తెలవదు అన్నారు. తెలంగాణ ఉద్యమం కెసిఆర్ దయాదాక్షణలో వల్ల అచ్చంపేట ప్రాంతానికి వలస వచ్చి గులాబి గూటికి చేరుకోవడం పట్ల నీకు 2008 సంవత్సరంలో ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. 2014లో కేసీఆర్ మీకు బి ఫారం ఇవ్వడంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సోయి మరిచావన్నారు. అన్నం పెట్టిన వారికి సున్నం పెడతా అంటే నల్లమల్ల ప్రజలు నీకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నరన్నారు. కెసిఆర్, కేటీఆర్ ను అచ్చంపేటలో తిరగని అంటున్నావ్ అది నీకు సాధ్యపడతదా అని గుర్తు చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ఒక్కటే కాదు యావత్ తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ గెలుపు వైపు చూస్తున్నారన్నారు. యావత్ తెలంగాణలో నిన్ను తిరగకుండా చేస్తాం అది గుర్తుపెట్టుకో అని సవాల్ విసిరారు. గువ్వల బాలరాజు కొంచెం నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటదని హెచ్చరించారు.



## 79 అడుగుల జాతీయ జెండాతో ఉజ్వల విద్యార్థుల ర్యాలీ

**సంగారెడ్డి, (ఫోకస్ న్యూస్)-ఆగస్ట్ 12:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా 79 అడుగుల భారీ జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీధులలో గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు చేసిన జాతీయ నినాదాలు పలువురిని ఆకర్షించాయి. ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై నాగేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా దశలోనే దేశం పట్ల దేశభక్తిని పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో జీవితంలో స్థిరపడి సమాజానికి, దేశానికి ఏదో ఒక రూపంలో సేవా చేయాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ విద్యార్థుల్లో జాతీయ భావము దేశము పట్ల దేశభక్తిని పెంపొందించడమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేష్, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్ రఘువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, లెక్చరర్లు సునీత, సమీర్, నర్సింలు, నవాబ్, నరేష్, వరలక్ష్మి, జీవిత, ప్రియాంక, సంగమేశ్వర్ రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, గంగయ్య, స్వాతి, మమత పాల్గొన్నారు.



# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యం నాది





**-కొరబడిన వసతుల కల్పన కోసం ఆరోగ్యమంత్రికి లేఖ రాస్తా**

**-17 కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేశా**

**-2.40 కోట్లతో సిటీ స్కాన్, టీ డయాగ్నస్టిక్ హబ్ ఏర్పాటు చేశాను**

**-ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

అత్యవసర పరిస్థితుల్లో పేద ప్రజల ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యంతో క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేశానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రసూతి ఆసుపత్రితో పాటు టీ డయాగ్నస్టిక్ హబ్ ను ఆయన పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పేద రోగులు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి క్రిటికల్ కేర్ సెంటర్ లో చేరాలంటే లక్షలు ఖర్చువుతాయని, అందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం తరపున వనపర్తి జిల్లా ఆసుపత్రిలో 17 కోట్ల వ్యయంతో 50 బెడ్లతో అత్యవసర చికిత్సల విభాగం ఏర్పాటు చేయడమే కాకుండా 25 బెడ్లతో కూడిన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ) ఏర్పాటు చేయించాన ని గుర్తు చేశారు. మరో 2.40 కోట్లతో సిటి స్కానింగ్, 135 పరీక్షలు చేసే సామర్థ్యం కలిగిన టి డయాగ్నస్టిక్స్ హబ్ సెంటర్ మంజూరు చేయిస్తే ప్రస్తుతం 30 నుంచి 40 పరీక్షలు జరపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొరవడిన వసతులు, సేవల గూర్చి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ఉత్తరం రాయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ పరంజ్యోతి విజయ్ కుమార్ ఉంగ్లం తిరుమల్ నాగన్న యాదవ్ హేమంత్ ముదిరాజ్ చిట్యాల రాము సూగురు మురళి సాగర్ గులాం ఖాదర్ జోహెబ్ హుస్సేన్ నీల స్వామి స్టార్ రహీం తదితరులు పాల్గొన్నారు.




# అంబులెన్స్‌లు మావి.. ఫోటోలు రేవంత్‌వా..?

**-వారికి సిగ్గు వేయదేమో కానీ.. చూస్తుంటే మాకు సిగ్గు వేస్తోంది.**

**-అంబులెన్స్ లపై సీఎం ఫోటోలను ఖండించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

దశాబ్దాలుగా అంబులెన్స్ లు అందుబాటులో లేని సమయంలో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి ఒక అంబులెన్స్ సమకూర్చగా తాను మంత్రి అయిన తర్వాత సి ఎస్ ఆర్ నిధులతో పాటు దాతల సాయంతో వనపర్తి, కొల్లాపూర్, అలంపూర్ నియోజకవర్గాల్లోని పలు ఆసుపత్రులకు 9 అంబులెన్సులు సమకూర్చామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రులను ఆయన ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిలిపిన అంబులెన్స్ లపై సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను చూసి అవాక్కయ్యారు. ప్రభుత్వ నిధుల నుంచి ఏఖాన (నయా పైసా) మంజూరు చేయకపోయినా నాటి ప్రజల అత్యవసర వైద్య సేవలను నిమిత్తం తాము దాతల సాయంతో సమకూర్చిన వాహనాలపై ఫోటోలు పెట్టుకోవడం చూస్తుంటే వారికి సిగ్గు వేయడం లేదేమో కానీ తమకు మాత్రం చూస్తుంటే సిగ్గు వేస్తోందని ఎద్దేవా చేశారు. సర్కార్ నిదులు ఇచ్చి స్టిక్కర్లు అతికించుకుంటే తప్పులేదు కానీ దాతలు, తాను, శ్రేయోభిలాషులు సమకూర్చిన అంబులెన్స్ ల మీద సీఎం ఫోటో పెట్టడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట.

**వనపర్తిలో క్రీడా పాఠశాల, క్రీడా మైదానం,హాకీ క్రీడా టర్ఫ్ మైదానం,స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థల పరిశీలన.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

విద్యాపర్తిగా పేరెన్నిక గన్న వనపర్తి జిల్లా రానున్న కాలంలో క్రీడలకు పుట్టినిల్లుగా మారనుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధి పరంగా నూతనంగా చేపట్టబోయే పలు నిర్మాణాలకు వారు స్థలాల పరిశీలన చేశారు.వనపర్తి మెడికల్ కళాశాల పక్కనగల ఎనిమిదిన్నర ఎకరాలలో క్రీడా మైదానం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. వనపర్తి బాలుర జూనియర్ కళాశాల మైదానంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. వనపర్తి జిల్లా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాల పక్కనగల మైదానంలో హాకీ టర్ఫ్ మైదానం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం శ్రీనివాసపురం శివారులో 35 ఎకరాల్లో క్రీడా పాఠశాల ఏర్పాటు కు వారు స్థల పరిశీలన చేశారు.వీటి నిర్మాణాలకు త్వరలోనే పరిపాలన అనుమతులు జారీ అవుతాయని వీటికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను వెంటనే సమర్పించాలని వారు అధికారులకు సూచించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. విద్యా రంగంలో పేరు గాంచిన వనపర్తి జిల్లా కేంద్రాన్ని రానున్న కాలంలో క్రీడారంగంలోనూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే విధంగా తర్ఫీదు చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, క్రీడా శాఖ అధికారులు, ఆర్డిఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ శిల్పి బైరోజు చంద్రశేఖర్

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ శిల్పి బైరోజు చంద్రశేఖర్ అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కొనియాడారు. ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో "ప్రతిభా పురస్కార%శీ%" అందుకున్న వనపర్తికి చెందిన శిల్పి బైరోజు చంద్ర శేఖర్ ను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో విభిన్న రంగాలలో ప్రతిభను సాధించిన కళాకారులు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారు వెలుగులోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చంద్ర శేఖర్ చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడం కొత్త ఉత్సాహాన్నిస్తుందని కొనియాడారు.

శిల్పిగా, సాహితీవేత్తగా, పరిశోధకుడిగా బహుముఖీయమైన ప్రతిభ కనపరిచిన బైరోజు చంద్ర శేఖర్ మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ. కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి జిల్లా విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, మారోజు తిరుపతయ్య, బి.యాదగిరి, మాజీ కౌన్సిలర్, బ్రహ్మ చారి, సుగుణ బ్రహ్మయ్య, సత్యం, ఈశ్వరాచారి, శ్రీనివాసులు, డా.శ్యాంసుందర్,రమేష్, రామ్మోహన్, యాదగిరిచారి, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తండాల్లో తీజ్ వేడుకలు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 12

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలు సోమవారం రాత్రి మండల వ్యాప్తంగా గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు దుబ్బ తండాలో,మండలంలోని అమర్ సింగ్ తో పాటు వివిధ తండాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు.9 రోజుల పాటు పూజలు చేసి పెంచిన మొలకల బుట్టలను స్థానిక ఆలయాల్లో ఉంచి పూజలు చేశారు.అనంతరం పెళ్లికాని యువతులు, చిన్నారులు మొలకల బుట్టలను ఎత్తుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం గోధుమ బుట్టలను ఒకచోట ఉంచి పూజలు నిర్వహించారు. చివరగా తీజ్ బుట్టలను సమీప జలాశయాల్లో వదిలారు.ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, లయన్స్ క్లబ్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్ శారద,అమర్ సింగ్ తండా మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్, స్థానికులు జగదీష్, జయపాల్, విశ్వనాథ్, బాలాజీ, ఉమేష్, సతీష్, శ్రీనివాస్, సుధీర్, దినేష్, గణేష్, శోభన్, బీమా నాయక్, సుధాకర్, దేవేందర్, చందా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు..

**- చెంచుల ఆటపాట నృత్యాలతో అచ్చంపేట పట్టణంలో భారీ ర్యాలీ....**

**- జై ఆదివాసి.. జై జై ఆదివాసి అంటూ చిందులు వేసిన మహిళా మణులు...**

**- జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన ఆదివాసులు...**

**- హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్, డీఎఫ్ఓ...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 12:

ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి ఆదివాసులు ఒకచోట చేరుకొని పండగ వాతావరణాన్ని నెలకొల్పే విధంగా వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి లు హాజరై ఆదివాసులతోపాటు ర్యాలీలో పాలుపంచుకున్నారు. అనంతరం ర్యాలీ మార్గం ద్వారా వెళుతూ చెంచులు ఆట, పాటల, నృత్యాలు వేషధారణలతో అచ్చంపేటలోని అంగిరేకుల శంకరయ్య గార్డెన్ ఫంక్షన్ హాలు వరకు చేరుకున్నారు. అనంతరం ప్రపంచ ఆదివాసి జెండా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... అచ్చంపేట నల్లమల్లలో ఆదివాసులందరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే నా యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. వీలైనంత త్వరగా మన్ననూర్ గ్రామంలో ఐటీడీఏ కార్యాలయానికి నూతనంగా పిఓ ను ఏర్పాటు చేస్తానన్నారు. ఆదివాసి చెంచులందరికీ పోడుపట్టాలు అందజేస్తామన్నారు. గిరిజన, సంస్కృతి సంక్షేమానికి మన సర్కారు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంలో ఆదివాసి చెంచులకు అన్ని రకాలుగా ఆదుకోవడానికి కృతనిచ్చేయంతో ఉందన్నారు. అందులో భాగంగానే మాచారం గ్రామంలో ఇందిరా జలసార విద్యుత్ కార్యక్రమాన్ని సీఎం చేతుల మీదుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెంచులందరికీ ఇందిరమ్మ ఇండ్లుతో పాటు ఐటీడీఏ ద్వారా వచ్చేటటువంటి సంక్షేమ పథకాలు కూడా పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

# నరకప్రాయంగా కొల్లాపూర్ రోడ్డు





**-రెండేళ్లుగా నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు.**

**-త్వరితగతిన పూర్తి చేయకుంటే ఆందోళనలు తప్పవు.**

**-బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రెండేళ్లు గడుస్తున్నా వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో చెలిమిల్ల గ్రామ శివారులోని కొల్లాపూర్ ప్రధాన రహదారి ప్రయాణికులు, వాహన చోదకులకు నరకప్రాయంగా మారిందని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల శివారులో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన జేఏసీ బృందంతో కలిసి పరిశీలించి, సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణ పనులను ఆగడానికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు వర్షాకాలాలు వచ్చిపోతున్నా చెలిమిల్ల శివారులో వాగుపై రూ.7.50 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు.

కొల్లాపూర్ నుంచి కర్నూలు వెళ్లాలంటే ఉన్న ఒకే ఒక్క ప్రధాన రహదారి ఇదేనని, అలాంటి దీనిని అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు.

దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది స్టూడెంట్స్ ఈ రహదారి మీదుగానే ప్రాణాలు అరచేత పెట్టుకొని ప్రయాణిస్తున్నారని, వాగు పొంగితే అవతలి గ్రామాలకు పెబ్బేరుకు రాకపోకలు నిలిచిపోతున్నాయని చెప్పారు. ఇటీవల కొల్లాపూర్లో ఓ మీటింగుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో నామమాత్రపు మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారని ఫైర్ అయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లించి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలోకి అనుమతించాలంటూ తల్లిదండ్రుల ఆందోళన

## పేరుకుపోయిన బెస్ట్ అవైలబుల్ పథకం బకాయిలు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 12



బెస్ట్ అవైలబుల్ పథకం కింద స్థానిక పిఎస్ఆర్ పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలను పాఠశాల లోకి అనుమతించాలని తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు.

మండల శివారులోని పీఎస్ఆర్ హై స్కూల్ లో బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు హోమ్ సిక్, రాఖీ పండుగ సెలవుల తర్వాత పాఠశాలకు తల్లిదండ్రులతోపాటు రాగా బెస్ట్ అవైలబుల్ పథకం బకాయిలు మంజూరు కానీ కారణంగా పాఠశాల యాజమాన్యం లోపలికి అనుమతించలేదు.

దీంతో పాఠశాల ఎదుట తల్లిదండ్రులు బైఠాయించి ఆందోళన చేపట్టారు.

పాఠశాలలోకి అనుమతించాలని, లేకపోతే టీసీలు ఇచ్చి పంపించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

ఐదారు గంటల పాటు ఆందోళన కొనసాగింది. పాఠశాల తరగతుల ముగిసిన అనంతరం బస్సులు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు అడ్డుకున్నారు. అనంతరం అదనపు ఎస్ఐ అంజమ్మ, ఏఎస్సై ప్రభాకర్ రెడ్డి లు పాఠశాలకు చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించగానే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతాయని, అంతవరకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. బకాయిలు వచ్చేవరకు తమ పిల్లలను పాఠశాలలోకి అనుమతించాలని , లేనిపక్షంలో ఇక్కడి నుంచి కదలబోమని భీష్మించుకు కూర్చున్నారు.

పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు వివరణ కోరగా... పాఠశాలలో 140 మంది విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుతున్నారని, విద్య, వసతి సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. మూడేళ్ల నుంచి బకాయిలు మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని.. దానివల్లే తమ బాధ తెలియజేయడం కోసం విద్యార్థులను లోపలికి అనుమతించలేదని తెలిపారు. ఏడాదికి ఒక్కో విద్యార్థికి రూ.42 వేలు చెల్లించాల్సి ఉన్నా... ప్రభుత్వం నుంచి బకాయిలు మంజూరు కావడం లేదన్నారు.

ప్రభుత్వం బకాయిలు చెల్లించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

చివరగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను లోపలికి అనుమతించడంతో ఆందోళన ముగిసింది.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి,12



బంజారాహిల్స్ పెద్దమ్మ దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాల పిలుపుమేరకు పెద్దమ్మ తల్లి కుంకుమార్చన వెళ్తారన్న సమాచారం తో మంగళవారం బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు చేశారు.కౌడి పల్లి పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేశ్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల కార్యదర్శి కృష్ణ పటేల్, ధర్మసాగర్ బూత్ అధ్యక్షుడు ఆంజనేయులు, హరీష్ ర్, శాగరాజు లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ నాటి నిజాం పాలన తలపించే విధంగా నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలన ఉందని అన్నారు. హిందువుల గుళ్ళను పడగొట్టి పూజలు అడ్డుకున్న మతోన్మాదులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాళ్ళ లక్ష్యాన్ని భుజాన ఎత్తుకుందని అన్నారు.తెలంగాణలో పెద్దమ్మకి పెద్దబోనం ఎక్కిస్తుంటే, బంజారా హిల్స్ పెద్దమ్మ గుడి రేవంత్ రెడ్డి కూల్చేసిందని ,అమ్మవారి విగ్రహాన్ని దొంగతనం చేసి, బోనాలు పగలగొట్టి, హిందువులను చిత్రవధ చేశారని,అయినా కాంగ్రెస్ వాళ్ళ కళ్ళు సల్లాలేవని బంజారా హిల్స్ పెద్దమ్మ గుడి లో నిర్వహించనున్న కుంకుమార్చన పూజలను అడ్డుకుంటోందని రాజేందర్ అన్నారు. కుంకుమార్చన కార్యక్రమానికి బయలుదేరుతారని పోలీసుల ద్వారా అరెస్ట్ చేయించిన కాంగ్రెస్ సర్కార్ నిరంకుశ, నియంతృత్వ చర్యను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని రాజేందర్ అన్నారు.

# నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

## జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 12



నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనీ (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.

మంగళవారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు,

రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను, ఆన్లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు, ఎరువుల తేదీ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు,

ప్రస్తుత సీజన్కు అనుగుణంగా రైతులకు ఎరువులు విత్తనాలు అందించాలని కృత్రిమ కొరత సృష్టించకూడదని ఆయన సంబంధిత డీలర్లు ఆదేశించారు,

ఆన్లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను విత్తనాలను విక్రయించాలన్ని విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ఆయన సూచించారు, షాపు ముందు ఎరువుల స్టాక్ వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు,

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయం తో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు,

కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలని సూచించారు,

పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు,

ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి 12:

మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఫణి కుమార్ జాతీయ లైబ్రరీ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ మంజుల జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సునంద ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.